# గురివిందగింజ

రంగనాయకులుగారు సెప్తనేరియన్ అయనకు తెలియకుండానే చాదస్తం పెరిగిపోయింది. తానూ భార్యా అనబడేస్త్రీ సయోధ్యకలిగి వున్నామని జనులనుకోవాలని ఆశిస్తాడు, అన్యోన్యదాంపత్యం యెలావుంటుందో చూపాలనియేదో సంభాషిస్తూ, చెపుతూ, కదిలిపోతూ. చేతూలాడిస్తూ నవ్వుతూ, అంతలోనే పెద్దమనిషిలాగా వర్తిస్తాడు,

అయనస్త్రీ బోర్ కొట్టినట్టు చూస్తుంది అక్కడెవరన్నా బంధువులుంటే, వారివంక చూసి తలాడించి, పెదిమవిరిచి నవ్వుతుంది.

ఆరోజున యిద్దరతిథులొచ్చారు వంటచేస్తున్నది, పూరీకూరా, మైసూర్ బోండా స్పెషల్, సేమియాపాయసం చేస్తున్నది ఇద్దరు స్త్రీ అభ్యాగతులొచ్చారు ఈభార్యాభర్తల సయోధ్య, వారి కోర్టింగ్ రోజులూ, వారి యిరువాగుల ఆత్మీయులూ, వారిసైకాలజీ అంతా తెలిసినవారే. అయిద్దరు స్త్రీలూ

నడివయస్సురాలు స్టౌ వెలిగించి అప్పడాలూ, వడియాలూ వేయిస్తున్నది. మరొకామె కొబ్బరిచిప్పలు తురిమి, తాలింపు తెచ్చి పక్కన పెట్టుకుని, గ్రైండర్‌సాయంతో కోబ్బరి పచ్చడి చేస్తున్నది.

వంటిల్లు పెద్దదే, రంగనాయకులుగారు వచ్చారు మొహం విప్పారివున్నది, భార్యా రామాను జమ్మకెదురుగా కనబడేచోట నిలబడి, ద్వారబంధం నిండుగా కనిపించాడు. తెల్లని పైజామా లాల్చీ, గాలికికదులు తుండగా చేతులాడిస్తూ అన్నాడు

రమావాణీ అమెరికా వెళ్ళింది ఆ అమ్మాయి కష్టాలు గట్టెక్కాయి. నీవు విన్నావా? తెలుసా?

విన్లేదండీ తెలియదు. పాపం ఆ అమ్మాయికి స్టేట్స్ జాబ్ రాలేదనీ యింకాయిక్కడేవున్నదనీ లోగడమీరే చెప్పారు నేనువాళ్ళింటికెళ్ళి వాకబ్‌చేయలేదు అంతవరకేతెలుసు అన్నాది పూరీలు వత్తి టేబిలోవుంచి ట్రే అందుకున్నది,

సెప్తనేరియన్ రంగనాయకులింకా వయసులో వున్నట్టే యెంతబావున్నాడో! వలభై యేళ్లోయాభైయ్యో అనుకుంటారు తెలియనివారు అనుకుంటూ తలలువంచి నవ్వుకున్నారు చుట్టాలు స్త్రీలు,

జాబ్‌కోసంగాదు రమావాణి తొందరపడింది, మామగారదేపనిగా, తిట్టుతూ దూషిస్తూ, రోజుకో ఉత్తరం యావరేజిన పడేశాడు, ఆమాటలు పడలేక ఆఉత్తరాలు చదవలేక, అమెరికా వెళ్తేనన్నా యీ తిట్లూశాపనార్ధాలూ తప్పుకాయేమోనని యేడిచింది రమావాణి, అలా చెప్పివూరుకోక రంగనాయకులుగారు మామగారు పడేసిన లేఖలలోని జిస్టుచెప్పసాగాడు.

నీకు నాబిడ్డను, రత్నమంటి వాడిని, చేతికందివచ్చిన వాడినందించి, అంటగట్టి, కొరివితో తలగోక్కున్నాను పెళ్లైన మొదటియేడే నయంగాని వ్యాధికి గురైనాడు నీకు భర్త వియోగం రాసిపెట్టివున్నదిగాబోలు. మాకుతెలియదు, దొంగ జాతకం వ్రాయించి, చూంపిచి మామెడలు వంచివప్పించారు మివాళ్లు నేవద్దంటే విన్నాడుగాదు నారత్నమంటి బిడ్డ

నుయమసదనానికి పంపగలిగావు, వ్యాధికుదర్చె లేదువాడికి. అసలు నువ్వు పెళ్లాడిందే వాడిని పరలోకానికి పంపాలని పెళ్లాడావు. నీచదువూ సంస్కారమూ, మావాడిని పైలోకానికి పంపటానికే ఉపయోగపడిందా? చూడు నా ప్రతాపం అన్నట్టు మొదటిడే మగపెధవని కన్నావు నీకు నీకొడుకి భాగం పంచాలావున్నదే కొద్ది అస్తి, అదికాజేయదలచావా? చాలా పెద్దచదువే చదివావుగా మావాడు బాగాసాయ పడ్డాడు గూడాను. పంపాయిరచుకోలేవూ? యేరోగమూలేదే నీకు? ఆంగవైకల్యమూలేదు, అలావుండేవిలేఖలు లేఖవచ్చిందంటే భయపడిపోయేది రమావాణి అన్నాడు కదిలిపోతూ. వీధిగేటు చప్పుడైంది ఫ్రెండ్సో అతిథులూ వచ్చారేమోనని గేటు వేపు వెళ్లాడు రంగనాయకులు

ఆలా మన్ను దిన్న పాములేషంటావేం రామానుజా! నీ తండ్రివార్సివడేసిన నిందలూనిష్ఠూరాల ఉత్తరాలు బాగున్నయ అనలేవూ. అందరు మామగార్లూ ఒకటే రమావాణి మామగారి స్పెషాలిటీ యేమీలేదనలేవూ? అన్నది కొబ్బరిపచ్చడి తయారు చేస్తున్నామె.

అని లాభం లేదు పిన్నీ తీసిపారేసినట్టు గాలిలోచేయి తిప్పి, అదేనాటిసంగతో, అయిపోయెగా నేను బాగానే వున్నాను వున్నాను మన సయోధ్యగలిగివున్నాము అన్నారు పిన్నీ! వినివూరుకుంటేనే నయం. చాదస్తం పట్టుకున్నాదైపోయే, అన్నది రామానుజమ్మ పూరీలు అందుకున్నాది, మరోబాండీలో నూనె పోసి, స్టౌవీదయుంచి, వెలిగించింది,

పూరీలు వేరే సూనెలోవేయిద్దాము, దాంటోనేవేయిస్తే కారంగావుంటాయి, అన్నది.

అలాగే, అన్నది రెండో బాందవి. అప్పడాలూ వడియాలూ డబ్బాల్లోవుంచి, యెడంగా పెట్టింది. చిల్లులగరిట అందుకున్నది.

రామానుజమ్మ పళ్లెం అందు బాటులోవుంచింది.

మెము, భోజనాలుకాగానే అలావెళ్ళి, పెళ్లివారి వివరాలు తెలుసుకునివస్తాము రామానుజా, అన్నాది పిన్ని ఆ పాస్తులూ వారి అచారవ్యహారాలూ అనవాయితీలు తెలుసుకుని రమ్మన్నారు మగపెళ్లివారు,

మధ్యాన్నం రెండింటికి, రంగనాయకులుగారింట్లో అతిధులు విందుగురిచి, మేడమీద గదులలో శయనించారు, స్త్రీ అతిధులు వూళ్లోకెళ్లారు.

రెండు గంటలు విశ్రాంతి. మళ్లానాలుగునించీ మళా పనిమనిషికి గిన్నెలేయటం యిల్లు మిచ్చించుకోటం తాళ్లమీద గూడ్డలుతెచ్చిస్టాండు మీదేయటం. అయిదుదాటింది, కాఫీలు తయారైనై, రాత్రి వంటకుప్రమించింది. రామానుజమ్మ.

అరున్నరకల్లా, వూళ్లోకెళ్లిన స్త్రీ అతిధులొచ్చేశారు. కాఫీ తాగి వంటసాయానికి దిగారు.

దీపాలు వేసింది రామానుజమ్మ యేడు గంటలైంది. దేవుని పఠంముందు దీపంపెట్టి ఊదొత్తులు వెలిగించింది దణ్ణం పెట్టి చెంపలేసుకున్నది. ఊదొత్తులవాసన యిల్లంతా వ్యాపిస్తున్నది.

వెనక్కు తిరిగిచూస్తే రంగనాయకులు నిలబడినవ్వుతూ కనిపించాడు యేమిటన్నట్టు చూసింది.

అవచ్చిన అతిధులలో ఒకడు సి. ఇ. వడ్డన చేస్తున్న నీ వంకే చూస్తూ భోజనంమరిచాడుచూడూ, మాటలుకలుపుదామని చూస్తే, నువ్వుయెటో చూస్తూ వెళ్ళిపోయావు, పాపం! ఆయనకి అవమాన మనిపించింది. అన్నాడు,

ఆ సి, ఇ, గారితో పిచ్చాపాటీ వేసుకుంటే. మీరుబాధపడతారని, అందరితో చనవుగా మాట్లాతుందని దురభిప్రాయం కలుగుతుందని, నాకు తలబిరుసున్నట్లు ఆయనకు తెలియాలని అలావెళ్ళిపోయినా మీరే మీ అనుకోనంటే, గుర్తుంచుకుని యీ మాటాయని ఛాన్సిస్తాలెండి వస్తావుంటాడుగా. వంటాబావుందని కితాబిచ్చాడు అని నవ్వింది రామానుజమ్మ

వంటయింటి తలుపులు తీసేవున్నాయి. అతిధిస్త్రీలిద్దరూ ఒకరు కందిపచ్చడిరుబ్బుతుంటే, రెండో ఆమె అల్లపచ్చడి తయారుచేస్తున్నది గాజుగిన్నెలో చింతపండుగుజ్జు, పళ్లెంలో చెక్కుతీసిన అల్లంముక్కా పచ్చిమిరప, బెల్లముక్క కొత్తిమేర తరిగివది వుంచుతున్నాద మీరిద్దరూ సతీపతుల సంభాషణ విని రంగాజమ్మను చూస్తూ బాగాఅన్నావు అన్నట్లు తలలూపుతూ నవ్వారు. పళ్లుబైట పడకుండా నవ్వారు.

రంగనాయకులు, రామానుజమ్మ సమాధానానికి నొచ్చుకోలేదు. నేనేమీ అనుకోను. సి.ఇ. సైజం చెప్పావంతే వాడి పెళ్లాం అవ్వ, అంటే వదినొందంతేనా, ఆమె తన

చెల్లెలికి వేవిళ్లనీ, చేసుకోలేకపోతున్నదనీ, నలతగా వుండి పడిపోతున్నాదనీ, చేసిపెడదామని పోయివొచ్చిందిట చన వుగా వుండేదిట మరిదితో సోఫాలో ఆయనకు చెరోవేపునా కూచునేవారట అప్పాచెల్లెలూ సియియేమో అట్రాక్టిల్‌హోదా, ఇద్దరిమీదా చెరో చెయ్యీవేసి తనశౌర్యసాహసాలు వర్ణించే వాడట యేదోగొప్ప ఉద్యోగి అని ఆమె యెంజాయ్ చేసిందట గానీ అప్ప అవమానించేవ్వటికి వెళ్ళిపోయిందిట డబ్బురాల్చ లేదేమో అంటున్నాడు రంగనాయకులు చివరిగదిలో ఫోన్ మోగింది. వాకిట్లో పిలుపు వెళ్లిపోయాడు రంగనాయకులు,

రామానుజమ్మ అతిధుల దగ్గరకివచ్చింది,

చారు చాలాబాగాపెడతావు పిన్నీ మంచివాసనవస్తున్నది ఒట్టిచారూ అన్నమేనినచ్చు. అన్నాది కూచున్నాది,

అతిధులిద్దరూ దగ్గరగా వచ్చికూచుని రహస్యంగా అన్నారు. మాటకు మాట అంటించలేవుటే రామానుజా! వీడు అంతకంటె గొప్పనిర్వాకమే చేశాడుగాదా? మీ అప్పకు చను విచ్చి నెత్తినెక్కించుకున్నాడు ఆవెర్రిబాగుల్ది నీకు పిడాకులిచ్చి తనను పెళ్లాడుతాడుగాబోలని అపోహపడింది. తెలినితక్కువది కాకపోతే నీతో వైరం పెట్టుకుంటుందా? అసహ్యంచుకుంటుందా దూరమై యేమిబావుకున్నదిటా. చెల్లెలేముఖ్యం మరిది పరాయివాడే యెంతగొప్ప ఉద్యోగం వెలిగిస్తున్నాసరే. మీ యిద్దర్నీ విడదీసిదెవరూ? నేనడగనా?

వద్దు పిన్నీ పోనిద్దూ మాటకు మటతెగులూ, నీటికి నాచుతెగులూ అని, బాధాకరమైన విషయం కెలకట మెందుకులే, లాభంలేదుగూడానూ డోంట్ నాగ్ అని నోరు మూయిం

చేస్తారు. యెంతైనా రక్షకదళంలో ఉద్యోగిగదూ. అని నవ్వింది

నర్లెమాకెందుకులే బృందాదేవిలాగా మగడిని కాపాడుకో మంచివనే కాని గురివిందగింజకి తన నలుపుతెలియదుట, యెర్రగాపున్నాననుకుంటుందిట అని భుజం తట్టారు,

యెనిమిదైనట్టున్నదే. వూళ్లో కెళ్లిన అతిధులువచ్చేసి నట్టున్నారు వడ్డించెయమా, అనిలేచారు.

అతిధులు రంగనాయకులూ భోజనాలు కానిచ్చి తాంబూలం నవులుతూ మేడమీద కెళ్ళిపోయారు,

పిల్లలిద్దరూ కిందగదిలో పడుకున్నారు, వాళ్లు నిద్రకు జోగంగానేరామానుజమ్మ గదిలోంచి వచ్చి వరండాలో చిరిచాపల మీదపడు కున్న అతిధులదగ్గరకూచున్నది.

ఫానుగాలి వేడిగా వున్నదే రామానుజా! ఇటు వేపు వరండాలోచల్లగావున్నది గాలికొడుతున్నది. తలగడాలుచాలు మాకు అన్నారు. పెళ్లిగారివివరాలు చెప్పారు. చాలాబాగున్నాయిసంబంధాలు రెండూ అన్నదొకామె ఆమే పిన్ని.

మొదట్లో బాగానే వుంటాయి రామానుజా తర్వాతఒక్కోరంగేబైటపడుతుంది, భోజనంచేస్తుంన్నంత సేపూ మీఆయన తన ఫ్రెండ్సుతో చెప్పినవ్వుతుంటే, మాకు వినపడాలనే చెపుతున్నాడనుకున్నాము. మీవాళ్లు వచ్చినప్పుడల్లా. పెట్టెతీసి, డబ్బుచాటుగా అందిస్తావుట తనకు తెలియదు, చూడలేదనుకుంటావుట మీవాళ్లే మోపోతూ పోతూ యేదో ఒకటి పట్టుకుపోతుంటే, తాను చూడనట్టూరుకుంటాడుట అన్నది రెండో

అతిథి, ఆమె అత్తయ్య పిన్ని నవ్వుతూ అన్నాది ఆమాటలే నవ్వుతెప్పించినై గురివిందగింజ అల్లుడు అనుకున్నా తన వాళ్లువచ్చినప్పుడు తనలావుపాటి పర్సు నిండివున్న జేబు ఖాళీ కావటం లేదు సదరుగావున్న వస్తువు కంటబడగానే, యిది నీకక్కర్లేదుగా అని తీసుకుపోతారు నువేమోచూస్తు వుండి పోతావు,

పోన్లె పిన్నీ పోయిలది పొల్లు వున్నది గట్టి అన్నది రామానుజ.

అంతేలే. అంతేలే, మాకెందుకు మేము తెల్లారుతూనె రైలుకోసం పరుగెత్తాలి అల్లునితో చెప్పావాలేదా?

చెప్పానుపిన్నీ రైలెక్కించివస్తా అన్నారు. అన్నారు,

చూద్దాం టికెట్లుకొన్నాడా? జీపుతెస్తాడాచూడాలి నడిపిస్తాడేమో మేం నడవలేం కనీసం సైకిల్‌రిక్షా అన్నాయెక్కాలి అని నవ్వారిద్దరూ రామానుజమ్మా నవ్వింది.

•)•(•